రాగం :
తాళం :

రచన :
సంగీతం :
గానం :

# 141. గౌతమీ గీతం

ప॥ జల తరంగిణి ఒదిగివున్నది అలల సవ్వడిలో
క్షీరధారల అమృత వర్షిణి ఆమె దారులలో
పలకరింపుకు ప్రాణమిచ్చే తల్లిరా! గోదావరి!
పులకరింతల పుట్టినిల్లు గౌతమీ గంగాఝరి ॥జల॥

చ॥1 పంట చేలకు పట్టుచీరలు సారెలిచ్చిన వైనము
గొంతులెండిన మూగనేలకు దాహమిచ్చిన వివరమూ
తరచి అడిగిన బదులు చెప్పదు మౌనమేలే భాషణం
పంచి ఇచ్చే సుగుణమేరా! పసిడికాంతుల భూషణం ॥జల॥

చ॥2 తేనెపట్టులు విడిది చేసిన తేట మాటల భాషకి
అరణమిచ్చెను సొగసులన్నీ తెలుగులో పద్యానికి
తీరమేమో వేదికైనది జయమనే సేద్యానికి
శ్రుతిని నాదం జతను కట్టెను ఆమెతో గమనానికి ॥జల॥

చ॥3 నాసికాగ్రం జన్మస్థలమై పుట్టుకొచ్చిన బిందువు

నడచి నడచి తెలుగువాకిట చేరవచ్చెను సింధువు

ధరణి జనులతో ఆమె బంధం పదిలపరచగ కాటను

తరుణి చరణం నెమ్మదించగ తీర్చిదిద్దెను బాటను ॥జల॥